01ATP15_01ATP15.qxd 15-03-2025 PM 11:01 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 16 మార్చి 2025 పేజీలు : 04


# గుడిపాటి బ్రహ్మనాయుడు రూ.కోటి కుచ్చుటోపి



గుడిపాటి బ్రహ్మనాయుడు ఫైల్‌ఫోటో



బ్రహ్మనాయుడు ఇంటికి నోటీసు అంటిస్తున్న దృశ్యం

- హార్మోని సిటీ ఎండి రవికుమార్ ఫిర్యాదు
- అనంతపురం రూరల్ స్టేషన్‌లో కేసు నమోదు
- పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న బ్రహ్మనాయుడు

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం శివారులో జాతీయ రహదారి-44 పక్కన అధునాథన సౌకర్యాలతో నిర్మాణాలు చేపట్టిన హార్మోని సిటీకి ఓ గుర్తింపు ఉంది. ఆ హార్మోని సిటీలో ఒక ఇంజినీర్‌గా పని చేసే గుడిపాటి బ్రహ్మణాయుడు దాదాపు రూ.కోటిని వాడుకుని అక్రమాలకు తెర తీయడంతో సంబంధిత సంస్థవారు నెల రోజుల క్రితం పోలీసులను ఆశ్రయించడం, పోలీసులు కేసు నమోదు చేసుకుని బ్రహ్మనాయుడుని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్రహ్మనాయుడుని పట్టుకుని తమ డబ్బును తమకు ఇప్పించాలని హార్మోని సిటీ సంస్థ ఎండి రవికుమార్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయితే గుడిపాటి బ్రహ్మనాయుడు పోలీసుల కళ్లుకప్పి తిరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. రాప్తాడు మండలంలో మరో ఒకటిరెండు భూ వివాదాల్లో గుడిపాటి బ్రహ్మనాయుడుకి సంబంధం ఉందని అందుకు సంబంధించిన బాధితులుకూడా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో హార్మోని సిటీలో వివిధ నిర్మాణాలను గోల్డెన్ గ్లోబ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో చేపట్టారు. గోల్డెన్ గ్లోబ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ తరుపున హార్మోని సిటీ నుంచి ఎన్.రవికుమార్ అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్‌లో గత నెల ఫిబ్రవరి 19వ తేదిన గుడిపాటి బ్రహ్మనాయుడుపై ఫిర్యాదు చేశారు. 92.20 లక్షలను తమ సంస్థ డబ్బును వివిధ రూపాల్లో వాడుకుని పలు డాక్యుమెంట్లను తీసుకుని బ్రహ్మనాయుడు పారిపోయినట్లు రవికుఆమర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు

మిగతా 2 లో...

# ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన అవసరం

-స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



గుంతకల్లులో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**గుంతకల్లు, మార్చి 15 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. రోజువారి జీవితంలో ప్లాస్టిక్‌ను వీలైనంత తక్కువగా వాడాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా మనిషి జీవితంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని ఆయన పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. డీఎల్‌డిఒ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఎక్కువ వాడడం వల్ల పర్యావరణం కలుషితమవుతుందన్నారు. ప్లాస్టిక్‌కు దూరంగా వుంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని మున్సిపాలిటీలో సిబ్బంది కొరత వల్ల

మిగతా 2 లో...

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మండల వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల రూపాయల పనులను పూర్తి : మంత్రి సవిత



బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత

**రొద్దం. మార్చి 15 ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బిటి రోడ్డు నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మండల పరిధిలోని కల్లుకుంట గ్రామం బాట సుంకులమ్మ గుడి దగ్గర నుండి పెద్ద గువలపల్లి గ్రామం వరకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టి శిలాఫలకం ఆవిష్కరించింది అనంతరం మంత్రి సవిత నాయకులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఏంటి ఏ కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఇచ్చిన వాగ్దానాలను ఒకటిగా నెరవేరుతున్నామని ఇప్పటికే రొద్దం మండల వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల పనులను పూర్తి చేశామని అదేవిధంగా నల్లూరు గ్రామం నుండి దండేపల్లి గ్రామం వరకు ఒక కోటి 20 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుందని దొడగట్టు గ్రామం నుండి డియర్ కొట్టాల వరకు కోటి 30 లక్షల రూపాయల నిధులతో బిటి రోడ్డు వేస్తామని ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న నల్లూరు కలుకుంట గ్రామాల మధ్య రెండు కోట్ల 80 లక్షల రూపాయలతో

మిగతా 2 లో...

# స్వచ్ఛ ధర్మవరం చేయడమే లక్ష్యం..!

- ప్రజల బాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం...!
- మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడి





మొక్కలు నాటుతున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రోడ్డుపై చెత్తను ఎత్తుతున్న మంత్రి

**ధర్మవరం,మార్చి15 (ప్రభాతవార్త)**

స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగుదామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ రైల్వేస్టేషన్ రోడ్డు వద్ద శనివారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మ ఖ్యఅతిథిగా మంత్రిసత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. ముందుగా మంత్రి స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన పార్కులో మంత్రి మొక్కలు నాటారు. అలాగే కార్యక్రమానికి పక్కనే ఉన్న 19వవార్డులో పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా మంత్రితోపాటు కమిషనర్, బీజేపీ నాయకులు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. అత్యంత పరిశుభ్రత ప్రాంతంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ధర్మవరంను తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. మొక్కలునాటే కార్యక్రమం నిర్వమణ, ప్లాస్టిక్ నిషేదం, స్వర్ణాంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. డయేరియా, మలేరియా, చికెన్గునియా తదితర వ్యాధులు రోగాలు బారినపడకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలన్నారు. ధర్మవరంలో చాలా కాలంగా పేరుకు పోయినచెతను తొలగించేక్రమంలో ఎంఆర్ఎఫ్ ప్రాజెక్టు రూ.2.50కోట్లతో దంపింగ్యార్డ్ వర్మికంపోస్టును ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, కమిషనర్ ప్రమోద్కుమార్, ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టీడీపీచీపురుపట్టి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజల బాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుందని, పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. అత్యంత పరిశుభ్రత ప్రాంతంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ధర్మవరంను తీర్చిదిద్దేలక్ష్యంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. మొక్కలునాటే కార్యక్రమం నిర్వమణ, ప్లాస్టిక్ నిషేదం, స్వర్ణాంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. ధర్మవరంలో చాలా కాలంగా దాదాపు 57 వేలు పేరుకుపోయినచెత ను తొలగించేక్రమంలో ఎంఆర్ఎఫ్ ప్రాజెక్టు రూ.2.50sోట్లతో డంపిం గ్యార్డ్ వర్మికంపోస్టును ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహే శ్, కమిషనర్ ప్రమోద్కుమార్, ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టీడీపీనాయకులు, చేనేత ప్రముఖులు సంధారాఘవ, టీడీపీ ఎస్సీ సెల్లిజిల్లా నాయకులు కేశగాళ్ల శీన, బీజేపీ అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డిశ్రీనివాసులు, బీజేపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు జింకాచంద్ర, గొట్లూరు చంద్ర, నాయకులు క్రిష్టాపురం జమీర్, నబీరసూల్, కంచం లీలావతి,బిల్లేశీన తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రతో స్వర్ణాంధ్ర : జిల్లా కలెక్టర్





ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం, మానవహారంలో కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ తదితరులు

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం కృషి

**హిందూపురం మార్చి 15 ప్రభాతవార్త**

మనం నివసించే ప్రాంతం పాటు మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉన్నప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమని స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనేందుకు కలెక్టర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు వచ్చారు. చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ శ్రీనివాసులు జిల్లా టిడిపి అధ్యక్షులు అంజన ప్ప మొదలగువారు హాజరయ్యారు. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన తర్వాత పట్టణ ప్రధాన రహదారుల్లో కొనసాగింది. అంబేద్కర్ సర్కిల్లో మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. తదుపరి స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు మొదలగు వాటిపై సూపరిండెంట్, ఇతర డాక్టర్లతో సమీక్ష చేశారు. తదుపరి ఆసుపత్రిలో పలు ప్రదేశాలను పరిశీలించి సూచనలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఇతర విభాగాల వైద్యం కూడా అందించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. దీనివల్ల ఒకే ప్రాంతంలో రిజిస్ట్రేషన్ల రద్దీ తగ్గుతుందని అన్నారు. ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశం లేనందున ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపించడం కనిపించిందని, ఒక ప్రదేశాన్ని నిర్ణయిస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ వైద్య సేవలను రోగులు వినియోగించుకుని ఇన్సెంటివ్ పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రిటికల్ మెడికల్ కేర్ కోసం భవన నిర్మాణం పనులు మరో ఆరు నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది కొరత ఉందని గైనకాలజీ విభాగంలో సమస్య ఎక్కువగా ఉందని ఈ అంశాన్ని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెండు నెలల్లో పోస్టుల భర్తీ నిర్వహించి నూతన ఉద్యోగులను కేటాయించే అవకాశం ఉందన్నారు. ఏడేళ్లుగా సిటీ స్కాన్ యంత్రం పనిచేయడం లేదని విలేకరులు మరో మారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా డాక్టర్లు డ్యూటీలో సక్రమంగా చేయడం లేదన్న అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉదయమే ఆస్పత్రికి వచ్చి హాజరు మేడం తిరిగి తమ క్లినిక్లకు వెళ్లిపోవడం జరుగుతోందని దీంతో డాక్టర్ల కోసం రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని సూపర్డెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రగతికి పరిశ్రమలు ప్రోత్సహిద్దాం

సౌర విద్యుత్ ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యత....ప్రభుత్వ విప్ కాలవ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

**డి.హిరేహాళ్, మార్చి 15 ప్రభాతవార్త:**

ప్రగతికి పరిశ్రమలు ప్రోత్సహిద్దామని రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం డి.హిరేహాళ్ మండలం కాదలూరు గ్రామంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా మండల బూత్ కన్వీనర్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజుల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు జిందాల్ ప్రతినిధి కనకారావు, ఎన్టిపిసి ప్రతినిధి రాజేష్, నెట్ క్యాబ్ డైరెక్టర్ శివశంకర్ నాయుడు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో గృహోపయోగ, వ్యవసాయ రంగాలతో పాటు పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వాడకం అధికమవుతోందన్నారు. మానవ జీవన ప్రమాణాలకు అవసరాలకు అనుగుణంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపటానికి శ్రీకారం చుట్టారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామిజకంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న కార్బన్ రసాయనాలతో వాతావరణం దెబ్బతిని మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించేందుకు ఇది మంచి సంద అవకాశమని ఆయన సూచించారు. వాతావరణ కాలుష్య ప్రభావంతో గాలి, నీరు, ఆహారం కలుషితంకు దారితీస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కార్బన్ ఉద్గారాలకు ప్రధాన కారణమవుతున్న వాటిలో బొగ్గు, ఇతరత్ర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు కీలకంగా మారాయన్నారు. మితిమీరిపోతున్న కాలుష్యాన్ని నివారించాలని ప్రపంచ దేశాలు సూచిస్తున్నాయన్నారు. అందుకు ప్రత్యామ్నయంగా గాలి, సౌర, విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి చందబాబు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గాలి, సోలార్ ద్వారా దేశంలో ఎంత విద్యుత్

మిగతా 3 లో...

# శేష వాహనంపై నరసింహుడు



**కదిరి, మార్చి 15 ప్రభాతవార్త**

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగాసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన నరసింహుడు భక్తులకు శేష వాహనంపై కనువిందు చేశారు. ఉదయం నిత్య పూజాహోమం అనంతరం యాగశాల నుంచిబయల్దేరి శ్రీవారు తిరు వీధుల్లో విహరించారు. కదిరి మల్లెల సౌరాభాను వెంట రాగా, విద్యుత్ దీప కాతుల నడుము స్వామివారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తిరు వీధుల్లో బారులు తీరారు. ఉత్సవంలో ఆలయ ఈఓ వెండిదండు శ్రీనివాసులురెడ్డి, ఆర్డిఓ వివిఎస్ శర్మ, ఉత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఆర్డిఓ ఆర్డిఓ వివిఎస్ శర్మ

భక్తులకు ధర్శనం ఇస్తున్న శ్రీవారు

**నేడు సూర్య, చంద్రవాహనంపై..**

శ్రీవారి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆదివారం స్వామివారు సూర్య, చంద్ర ప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం వేళ సూర్య ప్రభ రాత్రి వేళల్లో చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనం ఇస్తారు.

# ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

- మండల స్థాయిలో అధికారుల టీమ్లను మరింత బలోపేతం చేయాలి
- పాఠశాల విద్యా కమీషనర్ మరియు జిల్లా ఇన్చార్జి అధికారి విజయ రామరాజు
- జిల్లా అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 15 ప్రభాతవార్త**

అధికారులు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని పాఠశాల విద్యా కమీషనర్ మరియు జిల్లా ఇన్చార్జి అధికారి విజయ రామరాజు ఆదేశించారు. శనివారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి పాఠశాల విద్యా కమీషనర్ మరియు జిల్లా ఇన్చార్జి అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమీషనర్ మరియు జిల్లా ఇన్చార్జి అధికారి విజయ రామరాజు మాట్లాడుతూ ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని, ఏ పనిపైన మీ దగ్గరకు వచ్చినా సాధారంగా వారికి స్వాగతం పలికి పనులు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, నీటిని రవాణా చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ కింద ఐహెచ్హెచ్ఎల్ లను లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అన్ని పంచాయతీలలో పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ వారీగా అభివృద్ధి ప్రణాళిక తయారు చేసుకోవాలని, నియోజకవర్గానికి ఒక స్కిల్ సెంటర్ పెట్టుకునేలా చూడాలన్నారు. అన్ని శాఖల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను జాగ్రత్తగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లా ప్రొఫైల్ గురించి వివరంగా తెలియజేశారు. జిల్లా జనాభా 22.41 లక్షలని, జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఒక పార్ట్ ఉందని, మూడు రెవెన్యూ డివిజన్లు, 32 మండలాలు ఉన్నాయని తెలిపారు. డిఆర్డిఏ, డ్వామా, డీఎస్ఓ, డీఎం సివిల్ సప్లైస్, హౌసింగ్, ఏపీఎస్పీడీసీఎల్, రెవెన్యూ, మైన్స్, ఏపీఎంఐపీ, ఆర్డబ్ల్యూఎస్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీస్, పిజిఆర్ఎస్, ప్రైమరీ, సెకండరీ , సర్వీసెస్ సెక్టార్లు, హెచ్ఎన్ఎస్ఎస్

మిగతా 3 లో...

# తాడపత్రి మున్సిపాలిటీ నీ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారు

- చెత్త ఎవరైనా పడేస్తే కర్ర పట్టుకుని వస్తాడు - పారిశుద్ధ్య కార్మికులతో మంత్రి నారా లోకేష్ ముచ్చట్లు -ఓ వీడియో వైరల్



**అనంతపురం, మార్చి 15, (ప్రభాతవార్త బ్యూరో)**

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులతో టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా తాడపత్రి మున్సిపల్ చైర్మన్ , మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిని ప్రశంసిస్తూ మాట్లాడిన ఒక వీడియో శనివారం రాత్రి నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తాడపత్రి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారు.. రాష్ట్రంలోనే తాడపత్రి పట్టణాన్ని నెంబర్ వన్ చేశారు. తాడపత్రి పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కర్ర తీసుకొని కొడతాడు. మనం ఇక్కడ అలా చేద్దామా? అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేద్దామా అంటూ మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసే పారిశుధ్య కార్మి కులతో మంత్రి నారా లోకేష్ ముచ్చటించారు. తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తీరును అభినందిస్తూ మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది..



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకి సర్వం సిద్ధం : డీఈవో కృష్ణప్ప

- జిల్లాలో 23,730 మంది విద్యార్థులుకి 104 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు - 780 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులుకి 11 సెంటర్లు ఏర్పాటు



డీఈఓ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఇఓ జి కృష్ణప్ప, ఏసి లాజర్.

**కొత్తచెరువు మార్చి 15 ప్రభాతవార్త.**

2025 సంవత్సరం మార్చి 17 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు కి సంబంధించిన అన్ని మోలిక వసతుల కూడిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు శనివారం డీఈవో కార్యాలయంలో పదవ తరగతి పరీక్షలపై విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఇఒ జి కృష్ణప్ప మాట్లాడుతూ జిల్లాలో వంద రోజులు ప్రణాళికను పక్కా అమలు చేశాం ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17వ సోమవారం

మిగతా 2 లో...

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం - 135 సెంటర్లలో పరీక్షలు రాయనున్న 32,803 మంది విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త**

ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం పూర్తి చేసింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో ఏదైనా సందేహాలు వస్తే నివృత్తి చేయడానికి ప్రత్యేక కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేశారు.

అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 32,803 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్ర పరీక్షల విభాగం ప్రకటించిన పరీక్షల షెడ్యూల్ ప్రకారంగా ఈనెల 17వ తేదీ

మిగతా 2 లో...



02ATP27_02ATP27.qxd 15-03-2025 PM 10:59 Page 1



## సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, మార్చి 15 ప్రభాతవార్త:


చెక్కులను అందిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బాధితులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని బొమ్మనహాళ్ మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి విమల భర్త గిరిబాబు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన రూ..6లక్షల చెక్కును ఆయన అందించారు. అలాగే డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి నరగామానికి చెందిన కె. హనుమంతప్పకు రూ.45,800 చెక్కును మరియు మహిళ స్వయం సహాయక సంఘాలకు రూ.18,50,000లక్షల చెక్కును సంఘం ప్రతినిధులకు ఆయన అందించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

### చదువుకు మించిన ఆయుధం మరొకటి లేదు. కాలవ భరత్

రాయదుర్గం రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:


కాలవ భరత్‌ను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు.

పట్టణంలోని కస్తూర్బా గాంధీ స్కూల్ నందు సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ సహకారంతో కేజీబీవి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కాలవ భరత్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థినిలు మరింతగా చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రపంచాన్ని మార్చాలంటే చదువు ఒకటి ఆయుధమని, భారత రాజ్యాంగంలో భాగంగా సమాంతర హక్కులుగా ఈ భారత దేశ ప్రధాని మంత్రి నుంచి కిందస్థాయి చిరు ఉద్యోగులు వరకు మహిళలకు విద్యార్థులకు సమాంతర హక్కులు కల్పించబడ్డాయన్నారు. వాటిని గమనించి ముందుకు వెళ్తే ఉద్యోగాలు సాధించగలరని వారు తెలిపారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో విద్యా విజ్ఞానం పట్ల పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉద్యోగాలు సంపాదించుకునేలా విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలని, పదవ తరగతి పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో విద్యార్థినిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్, ఏఐవైఎఫ్ తాలుకా అధ్యక్షులు కుమార్, అఖిల, బంధం సేవా సంస్థ అధ్యక్షులు నాగయ్య, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ పునరుద్దరణ పై గళం వినిపించిన ఎమ్మెల్యేకు సన్మానం.

డి.హీరేహాళ్, మార్చి 15 ప్రభాతవార్త:


ఎమ్మెల్యే కాలవను సన్మానిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల ఎస్టీ జాబితా పునరుద్దరణ అంశంపై తన గళం వినిపించిన రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులును రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షులు మలకన్నల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులతో పాటు పట్టణంలోని లక్ష్మీ బజార్‌కు చెందిన లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల్లో మరికొందరు ఎమ్మెల్యేలు పార్థసారథి, పల్లె సింధూరారెడ్డి, గుమ్మనూరు జయరాములు, పార్లమెంటు సమావేశాల్లో మాట్లాడిన ఎంపిలు డీకే అరుణ తదితరులు వాల్మీకి ఎస్టీ పునరుద్దరణ జాబితా పునరుద్దరించాలని సమావేశాల సందర్బంగా తమ వాణిని వినిపించినందుకు రాయదుర్గం నియోజవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున వారికి శుభాభినందనలు తెలియజేశారు. రాబోవు అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో అక్కడ ఎంపిలు, ఇక్క ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వాల్మీకులు ఎస్టీ పునరుద్దరణ జాబితాపై తమ గళం మరింత వాడిగా వినిపించి కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా ప్రయత్నాలు సాగించి ఆమోదముద్ర వేయించి వాల్మీకి సామాజిక వర్గం 60ఏళ్లకల సహకారం చేసేందుకు చేయూతనివ్వాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, ఆర్మీ విశ్రాతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, హేమంత్, గంగాధర, గుండ మేస్త్రి మారెప్ప, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు అంజి, గంగాధర, అంజినప్ప, తిప్పేస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం... పర్యావరణ అభివృద్ధికి పాటుపడదాం

### స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో గూడన్న

కంబదూరు, మార్చి 15, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కంబదూరు మండల కేంద్రంలో ఎంపీడీవో గూడన్న ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు గూర్చి వివరించారు. ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలు తినకూడదని, అదేవిధంగా ప్లాస్టిక్ బాటిల్లో నీరు తాగకూడదని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. పలు పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి అనురాధ, వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, పాఠశాల సిబ్బంది హనుమంత రాయుడు ,లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు విద్యార్థులు

## ఎమ్మెల్యే అమిలినేని కలిసిన అక్కమాంబ ఆలయ కమిటి నూతన చైర్మన్....

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:


ఎమ్మెల్యేని సన్మానిస్తున్న ఆలయ కమిటి చైర్మెన్ జి.పద్మావతి.

పట్టణంలో వెలసిన అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీ అక్కమాంబ అమ్మవారి ఆలయానికి నూతనంగా ఎన్నుకోబడిన తొలి మహిళా చైర్మెన్ జీ.పద్మావతి తన కుటుంబ సభ్యులు, నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని తెదేపా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ నెలలోనే అమ్మవారి జాతర ఉంటుందని, కనుక అక్కడ చేయాల్సిన ఏర్పాట్లు, అభివృద్ధి పనులపై అందరితో కలిసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా ఆలయం అభివృద్ధి కోసం ప్రణిళికలను తయారు చేయించి సమిష్టిగా అందరూ కలిసి అభివృద్ధి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ది వాస్ కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం.మార్చి 15. ప్రభాతవార్త.


స్వచ్ఛ ఆంధ్ర సత్య దివాస్ కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ అర్ సుమతి తమ సిబ్బందితో కలసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా చీపుర్లతో కార్యాలయం పరిసర పరిసర ప్రాంతాలు శుభ్రపరిచారు.అనంతరం గుండిగానిపల్లి గ్రామము నందు నిర్వహిస్తున్న రీ సర్వే లో హోల్డ్ నందు ఉంచిన భూములను తమసిబ్బండితో రైతులకు సమస్యాలులేకుండా పరిష్కరిస్తామని తెలియ చేశారు ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథరెడ్డి అర్ఐ నాగిరెడ్డి విఆర్ లు కార్యాలయం ఆఇబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిద్దాం-ఎంఇఒ నాగరాజు

లేపాక్షి, మార్చి 15 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలో 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఎంఇఒ నాగరాజు సూచించారు. శనివారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిఒలు, ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈనెల 17 నుండి 31వ తేదీ వరకు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలో 275 మంది, ఓరియంటల్ పాఠశాలలో 240 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 210 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారన్నారు. విద్యార్థులకు తగిన మౌళిక వసతులు ఏర్పాటు చేశామని ఎంఇఒ తెలియచేశారు.

## అన్ని చెరువులకు నీరు అందించండి

హిందూపురం టౌన్ మార్చి 15 ప్రభాతవార్త


జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని చెరువులకు హంద్రీనీవా నీరు అందించాలని శనివారం హిందూపురం పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ చేతన్ కు జలసాధన సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు అనంతరం జలసాధన సమితి నాయకులు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు ప్రధాన కాలువ లైనింగ్ పనులు రద్దుచేసి కాలువ వెడల్పు చేయాలని కోరారు గత ఐదు సంవత్సరాల నుంచి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం నెరవేరలేదని కేవలం కొన్ని చెరువులకు మాత్రమే నీరు ఇస్తున్నారని ఈ సంవత్సరం 27 టిఎంసిలు నీరు రాగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 24 టిఎంసిలు వచ్చాయని ఉమ్మడి జిల్లాలో 2500 చెరువులు ఉండగా కేవలం 89 చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారని తెలిపారు వివిధ డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో జలసాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి


విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్ మార్చి 15 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల రాసే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ ఆకాంక్షించారు మున్సిపల్ కౌన్సిలర్ మహాలక్ష్మి నాగేంద్ర సౌజన్యంతో ముద్దిరెడ్డిపల్లిలోఉన్న జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్‌పాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు విద్యార్థులకు పదవ తరగతి పునాది లాంటిదని పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే పై చదువులు మరింత సులభతరం అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బండారు బాలాజీ, ఆదిశేషు, పాఠశాల హెచ్ఎం జ్యోతి, పాఠశాల చైర్మన్ రవికుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పరిగి మార్చి 15 ప్రభాతవార్త


విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పరిగి మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ పిలుపుమేరకు విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుతి, మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

అనంతపురం, మార్చి 15, (ప్రభాతవార్త బ్యూరో)


జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావు, ఎస్కేయూ ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ అనితలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ 201718 సంవత్సరంలో 14 విశ్వవిద్యాలయాల1109 పోస్టుల భర్తీ కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించగా 35 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా.. 3436 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అయితే ఈ ప్రక్రియ న్యాయ, పరిపాలన జప్యాల కారణంగా ఇంటర్వ్యూ ప్రక్రియ ఆరు సంవత్సరాలుగా వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వం మెరిట్ ఆధారిత నియామకాన్ని అడ్డుకోవడానికి, నోటిఫికేషన్ రద్దు చేసి తిరిగి నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రయత్నాలు చేసింది. ఈకేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లోఉంది. ప్రభుత్వం సుప్రీంకోర్టు లో అర్హత సాధించిన అభ్యర్థులకు అనుకూలంగా ఆపిడ విట్ దాఖలు చేసి ప్రక్రియ త్వరగా పూర్తి చేసి స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫోటో :ఎస్కేయూ ఇన్చార్జ ఉపకులపతికి వినతిపత్రం అందిస్తున్న స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులు ఫోటో: జేఎన్టీయూ ఉపకులపతికి వినతిపత్రం అందిస్తున్న అభ్యర్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు అనంతపురం, మార్చి 15, (ప్రభాతవార్త బ్యూరో) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావు, ఎస్కేయూ ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ అనితలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హతసాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ 201718 సంవత్సరంలో 14 విశ్వవిద్యాలయాల1109 పోస్టుల భర్తీ కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించగా 35 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా.. 3436 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అయితే ఈ ప్రక్రియ న్యాయ, పరిపాలన జప్యాల కారణంగా ఇంటర్వ్యూ ప్రక్రియ ఆరు సంవత్సరాలుగా వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వం మెరిట్ ఆధారిత నియామకాన్ని అడ్డుకోవడానికి, నోటిఫికేషన్ రద్దు చేసి తిరిగి నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రయత్నాలు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో అర్హత సాధించిన అభ్యర్థులకు అనుకూలంగా ఆపిడ విట్ దాఖలు చేసి ప్రక్రియ త్వరగా పూర్తి చేసి స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫోటో :ఎస్కేయూ ఇన్చార్జ్ ఉపకులపతికి వినతిపత్రం అందిస్తున్న స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులు ఫోటో: జేఎన్టీయూ ఉపకులపతికి వినతిపత్రం అందిస్తున్న అభ్యర్థులు

## రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**మొదటిపేజి తరువాయి...**నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగునున్నాయి.అందుకోసం 135 పరీక్షల కేంద్రాలను ఎంపిక చేశారు. రోజు మారిచి రోజు ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్షలు జరుగునున్నాయి. 135 మంది సీఎస్‌లు, 135 మంది డీవోలు ,1700 మంది ఇన్విజిలేటర్లు, దాదాపు 20 మంది ఏడీవోలు, ఏడు ప్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. అవసరం ఉన్న చోట సిట్టింగ్ స్క్వాడ్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.

**రెగ్యులర్ పరీక్షలతో పాటు ఓపెన్‌స్కూల్ పరీక్షలు కూడా :**

ప్రతి ఎడాది పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పరీక్షలను ప్రభుత్వం వేర్వేరుగా నిర్వహించేది. అయితే ఈ ఎడాది పదో తరగతి రెగ్యులర్ పరీక్షలతో పాటు ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలను కూడా ఒకే సారి నిర్వహించనుంది. ఓపెన్ స్కూల్ పరీక్షలకు 11 సెంటర్లను ఎంపిక చేశారు. మొత్తం 1111 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 11 సీఎస్‌లు, 11 మంది డీవోలు, 100 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. అవసరం ఉన్న చోట సిట్టింగ్ స్క్వాడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.

**పోలీసు స్టేషన్లకు ప్రశ్నపత్రాలు తరలింపు:** ఈనెల 6వ తేదీ రెగ్యులర్ పదో తరగతి, ఈనెల 11న ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు ప్రత్యేక వాహనాల్లో జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఆ వాహనాలను కలెక్టరేట్ ఏవో, డీఈవో, ఏసి, పోలీసుల సమక్షంలోనే ఓపెన్ చేసి ప్రశ్నపత్రాల బండిల్స్‌ను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఆయా ప్రశ్నపత్రాలు వచ్చిన రోజుల్లోనే వాటిని ప్రత్యేక వాహనాల్లో పోలీసు బందోబస్తు నడుమ ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు.

**పరీక్షలకు గట్టి పోలీసు బందోబస్తు :** పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలను గట్టి పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించనున్నారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో జిరాక్సు సెంటర్లను మూసివేయించనున్నారు.

**సందేహాలు నివృత్తి కోసం కంట్రోల్ రూం ఏర్పాటు :** పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు, పరీక్షల విధులు నిర్వహిస్తున్న వారికి ఏదైనా సందేహాలు వస్తే వాటిని పరిష్కరించడానికి కెవిఎస్‌ఆర్ స్కూల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూం నెం:8639185929కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలని డీఈవో, ఏసి కోరారు.

**జిల్లా అబ్జర్వర్‌గా జేడీ సుబ్బరాజు :** పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లా అబ్జర్వర్‌గా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్బరావును ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించారు. ఆయన ఆదివారం జిల్లాకు చేరుకోనున్నట్లు సమాచారం. ఆయన పరీక్షలు ముగిసే వరకు జిల్లాలోనే ఉంటూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం సమన్వయంతో ముందుకెళ్లనున్నారు.

**విద్యార్థులు ఒక రోజు ముందుగానే పరీక్షల కేంద్రాన్ని గుర్తించుకోవాలి :**

పదో తరగతి పరీక్షలు రాయడానికి వస్తున్న విద్యార్థులు తమకు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన పరీక్షల కేంద్రాన్ని ఒక రోజు ముందుగానే గుర్తించుకోవాలని విద్యాశాఖ, పరీక్షల విభాగం అధికారులు సూచించారు. ఆ విధంగా ముందు రోజే గుర్తించుకోవడం వలన మరుసటి రోజు నేరుగా రావొచ్చునన్నారు. అలాగే పరీక్షలు జరిగే రోజుల్లో గంట ముందుగానే పరీక్షల కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పరీక్షల కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు. ఎలక్ట్రికల్ వస్తువులకు అనుమతి లేదన్నారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము : డీఈవో ఎం.ప్రసాద్ బాబు**

ఈనెల 17వ తేదీ నుండి జరుగుతున్న పదో తరగతి రెగ్యులర్, ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. రెగ్యులర్ పరీక్షలకు 135 పరీక్షల కేంద్రాలను ఎంపిక చేశాము, 32,803 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే ఓపెన్‌స్కూల్ పరీక్షలకు 11 కేంద్రాలను ఎంపిక చేశాము. 1111 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తున్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

**విద్యార్థులు సూచనలు పాటించాలి : పరీక్షల విభాగం ఏసి గోవిందునాయక్**

పదో తరగతి పరీక్షలు రాయడానికి వస్తున్న విద్యార్థులు విద్యాశాఖ, పరీక్షల విభాగం జారీ చేసిన సూచనలను తప్పకుండా పాటించాలి. విద్యార్థులు ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని గుర్తించుకొని, పరీక్షలు జరిగే రోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షల కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లుతో పాటు ఎలక్ట్రికల్ వస్తువులకు అనుమతి లేదు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి పరీక్షల కేంద్రాల్లో మంచి వాతావరణం కల్పించడం జరిగింది. ఏమైనా సందేహాలు ఉంటే కంట్రోల్ రూం నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## గుడిపాటి బ్రహ్మానాయుడు రూ.కోటి కుచ్చుటోపి

**మొదటిపేజి తరువాయి...** 53/2025, 316(4), 318(4), 351(1), డిఎస్ఎన్ కింద గత నెల ఫిబ్రవరి 19న అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. గుడిపాటి బ్రహ్మానాయుడు ఆధార్‌కార్డు నెంబర్ 937838372489 ఈయన హైదరాబాద్‌లోని తిరుమలగిరిలోని మదీనాగూడలో తులసీరామ్ ఛాంబర్స్ వెనుక సాయితేజా ఇన్‌క్లూలో నివాసం ఉంటున్నారు. 2021 నవంబర్ 29వ తేది నుంచి తమ సంస్థలో ఎంప్లాయిగా ఉన్నారు. ఉద్యోగంలో చేరిన సమయంలో కూతురు మెడియల్ ఎంట్రెన్స్ ఫీజు కోసం 20 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. 2023 సంవత్సరం మే 16వ తేదిన తమ సంస్థ నుంచి రాజీనామా చేసి పారిపోయారని, రాజీనామాకు సంబంధించి ఎలాంటి నిబంధనలు పాటించలేదని, ఆ సంస్థ ఎండి రవికుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అతను పారిపోయే సమయంలో 13,70,000 తీసుకుని వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ సంస్థలో ఉద్యోగం చేసే సమయంలో తాడిపత్రి ప్రాంతానికి చెందిన ఇద్దరిని మా బంధువులు అని గుడిపాటి బ్రహ్మానాయుడు పరిచయం చేసినట్లు రవికుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో భాగంగా భూయజమానులకు 50 లక్షల రూపాయలను తమ సంస్థ నుంచి బ్రహ్మానాయుడు ఇప్పించాడని, కె.జగన్నాథ్, కె.రంగనాథ్ అనేవారికి ఒక్కొక్కరికి రూ.12.60 లక్షలను 2023 సంవత్సరం జనవరి 25వ తేదిన బ్రహ్మానాయుడు ఇప్పించినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ల్యాండ్ ఓనర్స్‌తో చేసుకున్న అగ్రిమెంట్లు, వివిధ పత్రాలు కూడా గుడిపాటి బ్రహ్మానాయుడే తీసుకుని పారిపోయినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. 13,70,000 శాలరీ అడ్వాన్స్ కింద, 25,00000 వెండర్స్ పేమెంట్ కింద, 50లక్షలు ల్యాండ్ ఓనర్స్‌కు ఇచ్చిన డబ్బు, 3.50లక్షలు మొబలైజ్ అడ్వాన్స్ కింద తీసుకున్న డబ్బులు కలిపి మొత్తం 92.20 లక్షలు తమ సంస్థలో ఎంప్లాయిగా పని చేసి పరారైన గుడిపాటి బ్రహ్మానాయుడు నుంచి తమకు రావాల్సి ఉందని గోల్డెన్ గ్లోబ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి.ఎన్.రవికుమార్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అనంతపురం రూరల్ పోలీసులు బ్రహ్మానాయుడు కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు సంబంధించి పోలీసులు నోటీసులను హైదరాబాద్‌లోని బ్రహ్మానాయుడు ఇంటి వద్ద అతికించినట్లు కూడా తెలియవచ్చింది. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని గుడిపాటి బ్రహ్మానాయుడు నుంచి తమకు డబ్బు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ ఎండి ఎన్.రవికుమార్ పోలీసులను కోరారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత తెదేపా నాయకులు.

**మొదటిపేజి తరువాయి...** వంతెనను ఏర్పాటు చేయబోతున్నామని ఎన్నికల హామీలలో భాగంగా చిన్న మాట ప్రకారం కోడి కూయక ముందే 4000 రూపాయలు లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్యూలు మంజూరు చేసామన్నారు రాబోవు రోజుల్లో మరిన్ని గోకులం షెడ్ లో నిర్మిస్తామని అంతే కాకుండా ఎం జె బి స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టామని ప్రతిరోజు పేదవాడి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్ లను పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి కడుపు నింపుతున్నామని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశంతో దొడగట్ట గ్రామం లో సబ్స్టేషన్ నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయని ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నాయని మంత్రి చవిత తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది కూటమి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన అవసరం

**మొదటిపేజి తరువాయి...** పట్టణంలో పారిశుద్ధ్యం లోపించిందని తగిన సిబ్బంది నియామకానికి సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన ఆయన సమస్యను మంత్రి దృష్టికి తీసికెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్, తహశీల్దార్ రమాదేవి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ అంజి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**గుండాల తాండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి :**

జిల్లాలోని అన్ని గ్రామాల్లో గుండాల తాండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మండలంలోని గుండాల తాండా గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబ కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాలను బాగు చేయాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు 3 నుండి 5 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో గుండాల తాండా గ్రామం కూడా వుందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు, ప్రతి ఇంటికి కొళాయి, గ్యాస్, పొలాలకు విద్యుత్ కనెక్షన్, గ్రామానికి తాగు, సాగునీరు కొరత లేకుండా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో 1247 మంది వుంటే 40 శాతం మంది మాత్రమే చదువుకున్నారన్నారు. సమాజంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం కమ్యూనిటీ సోప్ పిట్‌కు భూమిపూజ చేసి 11 మంది లబ్ధిదారులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి గర్భవతులకు సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఎంపిపి మాధవి, సర్పంచ్ మోతమ్మ, జిల్లా పరిషత్ సిఇఒ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీంభాషా, ఆర్డీఓ శ్రీనివాస్, డిపిఒ నాగరాజునాయుడు, డిఎల్‌డిఒ విజయలక్ష్మి, ఎంపిడిఒ శ్రీకాంత్‌చౌదరి, తహశీల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకి సర్వం సిద్ధం: డీఈవో కృష్ణప్ప

**మొదటిపేజి తరువాయి...** నుంచి ప్రారంభం కానున్నాయి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు శ్రీ సత్య సాయి జిల్లాలో 317 ప్రభుత్వ జిల్లా పరిషత్ ,కేజీబీవీ తదితర పాఠశాలలు ,132 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 449 పాఠశాలలు ఉన్నాయి పాఠశాలకు చెందిన 22,295 ప్రభుత్వ పాఠశాలలో చెందిన విద్యార్థులు 1435 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 23,730 మంది విద్యార్థులు కి 104 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఓపెన్ స్కూల్ విద్యార్థులకు జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల్లో 780 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడును జిల్లాలో ఆరు సమస్యాత్మక పరీక్ష కేంద్రాలు కి ప్రత్యేక నిఘ ఉంచడం జరిగిందన్నారు మొత్తం జిల్లాలో ఇన్విజిలేటర్లు స్కూల్ అసిస్టెంట్లు 760 మంది ఎస్జిటి లు424 మంది మొత్తం 1184 మందిని నియమించారు సెట్టింగ్స్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ లు డిప్యూటీ డివో ఎంఈఓ లు 6 మంది, ఫ్లైయింగ్ స్క్వాడ్ తాసిల్దార్స్ 6 మందిని, ఫ్లయింగ్ స్క్వాడ్ 6 సబ్ ఇన్స్పెక్టర్స్ నీ మొత్తం 18 మందిని నియమించడం జరిగింది, పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు పరీక్ష రాసే కేంద్రాల్లో లైట్లు ఫ్యాన్లు మంచినీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు వైద్య సిబ్బంది ఏర్పాటు చేశామన్నారు పరీక్ష జరిగే కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని పోలీస్ అధికారులకు మరియు లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. పరీక్ష హాలు లేకి విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించబడవు సెల్ ఫోన్లు భద్రపరచుటకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విభాగము లాజర్ , సూపర్డెంట్ పురుషోత్తం ప్రసాద్ మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర పాల్గొన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా తీర్చుకోవడంలో

## ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి



పాత ఊరులో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పిస్తున్న కమిషనర్,డిప్యూటీ మేయర్లు

అనంతపురం మార్చి 15 ప్రభాతవార్త

నగరాన్ని పరిశుభ్రంగా తీర్చుకోవాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని నగర పాలకు సంస్థ కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పాతూరు గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కు సహకరించాలని కోరారు. ఈ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కొరకు రెండు విధాలుగా కార్యాచరణ ఏర్పాటు చేశాము ఒకటి ప్రజలందరికీ కూడా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను అవగాహన కల్పించి, నగరంలోని వ్యాపార సముదా యాలలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా క్రమబద్ధీకరించడం, ఒకవేళ ప్లాస్టిక్ ను వినియోగిస్తే జరిమానా విధించడం చేస్తామన్నారు. కావున నగర ప్రజలు సహకరించి ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆయన విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య ,కోగటం విజయభాస్కర్ రెడ్డి , నగరిపాల సంస్థ సిబ్బంది మరియు ద్వాక్రా సంఘాల మహిళలు పాల్గొనడం జరిగినది.

## బాధితులకు న్యాయం చేయండి : సిపిఎం

అనంతపురం మార్చి 15 ప్రభాతవార్త



సిపిఎం నాయకులును అరెస్ట్ చేస్తున్న పోలీసులు

రూరల్ పరిధిలో ఉన్న పాపం పేట గ్రామ పంచాయతీలో సర్వే నెంబర్ 1061 లో కొన్ని కుటుంబాలు 40 సంవత్సరాలు పైగా ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు. హైకోర్టు తీర్పు అని రెవెన్యూ అధికారులు శనివారం ఉదయం వందల మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు బాధితులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా ఇండ్లను కూల్చి వేయడం సమంజసం కాదని సిపిఎం పార్టీ పేర్కొంది. ఆ పార్టీ నగర కార్యదర్శి రామి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు ముత్తుజ బాధితులను పరామర్శించడానికి వెళితే వారిని అక్రమంగా అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు . ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా వారు అక్కడ ఇల్లు కట్టుకొని, ఇంటి గుత్తులు కట్టి ,పంచాయతీ అధికారులు అప్రూవల్ ప్రకారం ఇల్లు కట్టుకొని సంసారం చేస్తున్నారని హైకోర్టు పేరు చెప్పి వారిని బలవంతంగా పంపించడం పద్ధతి కాదని తెలిపారు. ఈ మధ్యకాలంలో భూములకు విలువ పెరిగిన తర్వాత చిన్న చిన్న లోసుగులు ఆసరా చేసుకుని కోర్టులలో వేసి ఎవరు బలవంతులు అయితే వారికి అనుకూలంగా తీర్పులు వచ్చే విధంగా చేసుకొని పేదలను బలవంతంగా భూముల నుండి తరిమి వేసే చర్యలు ఈ మధ్యలో ఎక్కువగా వస్తున్నాయని విమర్శించారు. కూల్చివేత సందర్భంగా ఆర్డీవో వారికి న్యాయం చేయండి అనగా ఏమాత్రం స్పందించకపోవడం భావ్యం కాదని తెలిపారు. అదేవిధంగా కోర్టు తీర్పులను మేము అమలు చేస్తున్నామని చెప్పే అధికారులు 2018 సంవత్సరంలో సెంట్రల్ పార్క్ స్థలాన్ని కబ్జా చేసిన వారి నుండి కాపాడి ఆ స్థలాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన ఇప్పటిదాకా సెంట్రల్ పార్కు స్థలాన్ని సర్వే చేసిన పాపాన రెవెన్యూ అధికారులు పోలేదని విమర్శించారు. దీనికి కారణం సెంట్రల్ పార్కు స్థలంలో రాజకీయ నాయకులతో పాటు, డబ్బు, అధికారం ఉన్న వారు కాబట్టి ఆ స్థలం జోలికి పోవడం లేదని తెలిపారు. ఈ సమస్యను ఆర్డిఓ గారిని అడగగా మాకు ఇదంతా ఏమి తెలియదని మీరు ఏమన్నా ఉంటే మా దృష్టికి తీసుకుని వస్తే పరిశీలిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అదే విధంగా పాపం పేట పంచాయతీలో ఇలాగే వందల ఎకరాలలో భూమి లిటిగేషన్ లు ఉన్నాయని పత్రికల్లో వస్తున్న అధికారులు ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమవుతున్నారని తెలిపారు. అరెస్టు అయిన నాయకులను సొంత పూచి మీద విడుదల చేశారు.

## ప్రగతికి పరిశ్రమలు ప్రోత్సహిద్దాం...

**మొదటిపేజీ తరువాయి...** ఉత్పత్తిచేస్తారో అందులో మూడోవంతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్పత్తిచేస్తామని ప్రధానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. అందుకు అవసరమైన విద్యుత్‌లైన్ల ఏర్పాటుతో పాటు పవర్‌గ్రేడ్ కోసం రూ.వేల కోట్ల ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.31వేలు చొప్పున రైతు ఖాతాకు జమా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్టీపిసి, జిందాల్ లాంటి విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు కేవలం మీ భూములు అద్దెకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని వివరించారు. భూమిపై అన్ని హక్కులు రైతులకే ఉంటాయన్నారు. కావాల్సినప్పుడు భూమి ఎవరికైనా అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రతి రెండేళ్లకు ఐదు శాతం చొప్పున అద్దెపెంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా పూర్వీకులు, పెద్దలు సంపాదించిన భూములు అమ్ముకోవడానికి రైతులు సిద్ధపడరని చెప్పారు. అలాంటి వారి దీర్ఘకాలం అద్దెకు ఇచ్చిన ఆదాయం క్రమంగా పెరుగుతూ వస్తుందన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలతో పాటు గ్రామాబివృద్ధికి కంపెనీలు సహరిస్తాయన్నారు. గ్రామంలో ఎదైనా అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక చేయూత అందిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మెఘావ్యాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా అత్యంత వెనుకబడ్డ మన రాయదుర్గం నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అడుగులు పడుతున్నాయన్నారు. 7,500మెఘా వ్యాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఈ ప్రాంతంలో అవకాశాలు ఉంటాయన్నారు. సోలార్ ప్లాంట్లకు భూములు ఇవ్వడానికి స్వచ్ఛందంగా రైతులు సోదరులు ముందుకు రావడం సంతోషించదగ్గ పరినామమన్నారు. దలారీల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. అద్దెకు ఇచ్చే రైతులు వారి భూ వికాసాన్ని పకడ్బందిగా ఉంచుకోవాలన్నారు. భూ వివాదాలు దాచిపెట్టి కంపెనీలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎంతో ప్రయోజనకరమైన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు మరిన్ని రావడానికి రైతులు సహకారం ఎంతో అవసరమన్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతల సందేహాలను ఎమ్మెల్యేతో పాటు ఆయా కంపెనీల ప్రతినిధులు నివృత్తి చేశారు.

## అసిస్టెంట్ ప్రొపెసర్ ఆత్మహత్య

బుక్కరాయసముద్రం మార్చి 15 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న యోజితసహో

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అసిసెంట్ ప్రొపెసర్ యోజితసహో (27) అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొపెసర్‌గా విధులు నిర్వహిస్తున్న యోజితసహో ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని రాయ పూర్ కి చెందిన ఈమే బుక్క రాయ సముద్రంలో ఇంటిని అద్దెకు తీసుకొని ఇక్కడి నుండి ప్రతి రోజు విధులకు వెళ్లి తిరిగి వస్తా ఉంటుంది.శనివారం ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసు కొని ఆత్మహత్యచేసుకుంది. స్థానికులు గమనించి పోలీ సులకు సమాచారం ఇవ్వడంతో సిఐ కరుణాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతురాలు కుటుంబ సభ్యలకు సమాచారం తెలపి, వారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విభాగాలను శుభ్రపరుస్తున్న ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు మరియు వైద్యులు

అనంతపురం వైద్యం మార్చి 15 ప్రభాతవార్త



డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి నస్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ కార్యాల యాల్లో స్వచ్ఛ ఆంధ్రను నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి తన కార్యాలయం లోని సిబ్బందితో కలిసి కార్యాలయం లోని అన్ని గదులు మరి యు ఆవరణం ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది , అనంతరం పరిసరాలు పరిశుభ్రతలో భాగస్వాములముఅవుతామనీ కార్యాలయ సుబ్రతలో మావంతుగా బాధ్యత తీసుకొంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ఎ ఓ గిరిజ మనోహర్ రావు , మలేరియా అధికారి ఓబులు, ప్రోగ్రాం అధికారి డా రవిశంకర్, పీఎంట నాగన్న ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ కే.ఎస్.ఎస్. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అసుపత్రి డాక్టర్లతో కలిసి ఆసుపత్రిలోని పలు విభాగాలను శుభ్రం చేశారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

హాజరైన పలు ఫ్యాక్టరీ ఆసుపత్రిల ప్రతినిధులు

అనంతపురం వైద్యం మార్చి 15 ప్రభాతవార్త



ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమాన్ని నిర్వహించా లనే ప్రభుత్వ ఆదేశాను సారం ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ప్రాంగణం నుండి క్లాక్ టవర్ వరకు గ్రీన్ ర్యాలీని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముని ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు ఆయనతోపాటు పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, వైద్య ఆరోగ్యశాఖ డెమో అధికారి త్యాగరాజు తో పాటు పలు పరిశ్రమల ,ఆసుపత్రుల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యత , సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడంలో పునర్విని యోగించదగిన వాటిని ప్రోత్సహించడంలో ప్రజల పాత్ర గురించి తెలియ జేశారు. కళాజాతర కార్యక్రమంతో ర్యాలీ తరువాత పోస్టర్ విడుదల, గుడ్డ సంచుల పంపిణీ చేపట్టారు.

## విద్యార్థులకు ఆర్టీసిలోఉచిత ప్రయాణం

-ఆర్టీసి రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్, మార్చి 15 ప్రభాతవార్త



10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఈనెల 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఏపిఎస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని ఒక ప్రకటనలో తెలియచేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లు కండక్టర్‌కు చూపించి తమ నివాస ప్రాంతం నుంచి పరీక్ష కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. బస్సు పాసు లేకపోయినా కేవలం 10వ తరగతి హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలియచేశారు. జిల్లాలోని అన్ని పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు సర్వీసుల్లో ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందని కావునా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది



పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, మార్చి 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శని వారం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పి ఇలియాజ్‌బాషా ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ పరిసరాల్లో లేకుండా ఏరివేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఐలు మధు, పవన్‌కుమార్, బాబు, ఆర్ఎస్ఐలు జాఫర్, రమేష్ నాయక్, బాబ్జాన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆశావర్కర్‌కు తీవ్ర గాయాలు

- వ్యాక్సిన్ సెంటర్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి

శింగనమల, మార్చి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్ పద్మావతి శనివారం సలకం చెరువు నుంచి శింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా మట్ల గొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు ఆమెను మండల కేంద్రంలోని సిహెచ్‌సి సెంటర్‌కు తీసుకుని రావడంతో వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కొరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ.. వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే ఎంపిహెచ్‌ఓ మేల్ పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రతిసారి సలకం చెరువుకు వెళ్లి వాక్సిన్ తీసుకుని రావడం ఇబ్బందిగా మారిందని, కావున అధికారులు స్పందించి అందరికీ అనుకూలంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వ్యాక్సిన్ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఆశా వర్కర్ పద్మావతి

## రాజ్యాధికారం సాధించటం ద్వారనే బహుజనులకు న్యాయం

- ఘనంగా బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి వేడుకలు



కాన్షీరాం జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న జెన్నె చిన్నదుర్గప్ప.



కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న వెంకటయ్య

పామిడి, మార్చి 15 ప్రభాతవార్త

రాజ్యాధికారం సాధించటం ద్వారనే బహుజనులకు న్యాయం జరుగుతుందని అందువల్ల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల్లో చైతన్యం తీసుకొచ్చి రాజ్యాధికార సాధన కోసం కృషి చేస్తామమని రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెన్నె చిన్నదుర్గప్ప, బిఎస్పీ నాయకులు వెంకటయ్య పేర్కొన్నారు. భారతదేశ కుల వ్యవస్థలో అట్టడుగు వర్గాలైన బహుజనుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన రాజకీయవేత్త బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం 91వ జయంతి వేడుకలను శనివారం రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెన్నె చిన్నదుర్గప్ప, బిఎస్పీ నాయకులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆయాపార్టీల శ్రేణులు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారమే బహుజనుల అంతిమ లక్ష్యం అన్నారు. భారతదేశ రాజకీయాల్లో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన సామాజిక సమానత్వ సిద్ధాంతకర్త కాన్షీరాం మహోన్నతుడని కొనియాడారు. ఒక ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న మాయావతిని దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసిన కాన్షీరాం మహనీయుల పేరుతో విశ్వవిద్యాలయాలను నెలకొల్పి అతితక్కువ కాలంలో నిరుపేదలకు లక్షల ఎకరాల భూములను పంపిణీ చేయించి విప్లవాత్మక పథకాలను మాయవతి ద్వార అమలు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు ఓబులేసు, మల్లికార్జున, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) మండల అధ్యక్షులు రామాంజనేయులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

- స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో యోగనంద రెడ్డి



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

గార్లదిన్నె మార్చి 15ప్రభాత వార్త

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గార్లదిన్నె మండల కేంద్రంలో ఎంపీడీవో యోగనంద రెడ్డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆయన మండల సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలు తినకూడదని, అదేవిధంగా ప్లాస్టిక్ బాటిల్లో నీరు తాగకూడదని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం గార్లదిన్నె గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి డ్యామ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి తోపుడు బండ్లు, షాపుల వాళ్ళకి ప్లాస్టిక్ కవర్ల గురించి తెలియపరిచి ఉచితంగా పేపర్ బ్యాగులు పంపిణీ చేశారు..పలు పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు వరికూటి సుబ్బమ్మ,ఈఓఆర్డి దామోదరమ్మ,ఆర్డబ్ల్యూ ఏఈ లక్ష్మన్న,ఏపిఓ నాంచారమ్మ,ఏపిఎం మల్లికార్జున, ఐసిడిసి సూపర్వైజర్ వాణి,గార్లదిన్నె పంచాయతీ కార్యదర్శి పి.చంద్రశేఖర్,కార్యాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## ఆశా కార్యకర్తలపై పని ఒత్తిడి తగదు

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

అనంతపురం వైద్యం మార్చి 15 ప్రభాతవార్త

ఆశా కార్యకర్తలపై అధికారులు పని ఒత్తిడి అధికంగా పెంచడం తగదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు అన్నారు సింగనమల మండలం తరిమెల పీహెచ్సీ కేంద్రంలో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న పద్మావతి తన విధులతో పాటు అధికారులు కేటాయించిన అదనపు విధులు నిర్వర్తించే క్రమంలో ప్రమాదానికి గురిఐ నగరంలోని కావేటి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని విషయాన్ని తెలుసుకున్న సిఐటియు నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి పరిస్థితిని వాకబు చేసిన అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయానికి చేరుకొని నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ ఆశ వర్కర్ కు సంబంధం లేని పనిని అధికారులు కేటాయించి వేధింపులు గురిచేశారని అ ఒత్తిడిని భరించలేక తన కొడుకుని తీసుకొని బండిమీద వ్యాక్సిన్ క్యారెర్ తీసుకుని వస్తుండగా ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందని, మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు పంపించారని అన్నారు. ఆశాల కార్యకర్తల పట్ల ఈ సంఘటన బట్టి చూస్తే అధికారులు నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి. దేవి మాట్లాడుతూ ఆశ వర్కర్ పద్మావతికి మెరుగైన వైద్యం అందిస్తామని ఆమెకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూసుకునే బాధ్యత మాదిని ఆమె కోలుకునేంతవరకు ముగ్గురు చొప్పున డాక్టర్లు, ఏఎన్ఎం లను నియమించామని ఆమె తెలియజేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని ఆశలకు సంబంధంలేని పనులు చేయించకుండా మెడికల్ ఆఫీసర్లకు ఆర్డర్లు ఇస్తామని త్వరలోనే జాయింట్ సమావేశం నిర్వహించి నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమం లో సిఐటియు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నాగమణి, ఎస్ నాగేంద్ర కుమార్ కోశాధికారి గోపాల్ ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నాగభూషణం ఏటీఎం నాగరాజు, నగర నాయకులు ఆజం భాష, ఎర్రి స్వామి, తిరుమలేశు,, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సౌజన్య వరలక్ష్మి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఇరిగేషన్ ప్రాజెక్ట్, హెచ్.ఎల్.సి, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు అమలు నిర్వహించాలన్నారు. ప్రైమరీ సెక్టార్ పై నెలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నామని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, జిల్లాలో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. మెటీరియల్ కాంపోనెంట్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యం పూర్తి చేశామని, పిజిఆర్ఎస్ పై ప్రతి బుధవారం సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, శ్రీనివాస్, జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పీడీ సలీమ్ భాష, డిటిసి వీర్రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిపిఓ నాగరాజునాయుడు, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఎల్డీవోలు విజయలక్ష్మి, లలితా బాయి, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది

-కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా



గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,మార్చి 15 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామం లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా పిలుపునిచ్చారు.అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కల పల్లి గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమాన్ని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులతో కలసి నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా మాట్లాడుతూ నెలలో మూడో శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని జిల్లా అధికారులు, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కక్కలపల్లి గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా కక్కల పల్లి ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. గ్రామము లోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని,గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కదుపులోకి వెళితే ఆరోగ్యం పాడవుతుందని, మీ ఇంట్లో ఎంత ప్లాస్టిక్ వాడుతున్న దానికి బదులుగా బట్టల బ్యాగులను వాడాలని, చీర, పంచెలనుబ్యాగులుగామార్చుకోవాలని,ప్లాస్టిక్‌ను తక్కువగా ఉపయోగించాలని, దానిని అలవాటుగా మార్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంనకు వ్యాపార వర్గాలు సహకరించాలని వ్యాపారులు స్వచ్ఛతను పాటించాలని ఎక్కడబడితే అక్కడ వ్యర్థ పదార్థాలను వేసి ప్రజలకుహానికలిగించవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.నారాయణపురంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాము

ఈ.ఓ.ఆర్.డి. వెంకట నాయుడు,గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు



గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,మార్చి 15 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం గ్రామం ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని ఈ ఓ ఆర్ డి వెంకట నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబుపిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిది లోని ఏ. నారాయణ పురం గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాని సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్మికులతో కలిసి నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలలో మూడో శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని జిల్లా అధికారులు, అనంత అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల ఎమ్మెల్యే లు దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఏ. నారాయణపురం గ్రామంలో నిర్వహించామన్నారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఏ. నారాయణపురం ను స్వర్ణ గ్రామంగాతీర్చిదిద్దాతామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. గ్రామము లోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని,గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ఎంత వీలైతే అంత తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కదుపులోకి వెళితే ఆరోగ్యం పాడవుతుందని, మీ ఇంట్లో ఎంత ప్లాస్టిక్ వాడుతున్న దానికి బదులుగా బట్టల బ్యాగులను వాడాలని, చీర, పంచెలను బ్యాగులుగామార్చుకోవాలని,ప్లాస్టిక్ ను తక్కువగా ఉపయోగించాలని, దానినిఅలవాటుగా మార్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామం నకు వ్యాపార వర్గాలు సహకరించాలని వ్యాపారులు స్వచ్ఛతను పాటించాలని ఎక్కడబడితే అక్కడ వ్యర్థ పదార్థాలను వేసి ప్రజలకు హాని కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## దళితులకు, బలహీనవర్గాలకు రాజ్యాధికార చైతన్యం నింపిన మహనీయుడు కాన్షీరామ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బలహీన వర్గాల హక్కుల పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ 91వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు మాట్లాడుతూ.. కాన్సీరామ్ పీడత వర్గాల సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అన్ని సమస్యలకు రాజ్యాధికారంతోనే పరిష్కారమని భావించి బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిన మహానుభావుడు, భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బలమైన రాజ్యాంగం రచించినప్పటికీ రాజ్యాధికారాన్ని ఉన్నత కులాలు మాత్రమే చలాయిస్తున్నారని, జనాభా 85 శాతం ఉన్నప్పటికీ వారు ఓటరుగా మిగిలిపోతున్నారని వీరు రాజకీయ పరిపాలనలో భాగస్వాములు కావడం లేదనే ఉద్దేశంతో పీడత కులాల వారికి రాజ్యాధికారం దక్కాలని ఉద్దేశంతో ఉద్యమాన్ని ప్రారంభించి 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీని స్థాపించి, దళితుల బలహీన వర్గాల ఓట్లను ఒకే తాటిపైకి తీసుకొచ్చాడన్నారు. బలహీన వర్గాల వారు ఈయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శింగనమల పాండు, భానుప్రకాష్, మన్నల ఓబులేసు, నాగభూషణం, వెంకటేష్ గౌడ్, ఆనంద్, నరేష్, హరిఓబులేసు, రాయుడు, మధు, వెంకటేష్, భాష పాల్గొన్నారు

## 19న శ్రీగంగాభవాని దేవస్థానం హుండీ లెక్కింపు

తాడిపత్రి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీగంగాభవాని దేవస్థానం హుండీలను ఈ నెల 19వతేదీ బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా సహాయ కమీషనర్ ఆదేశాల మేరకు హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరకామణ సేవలో పాల్గొనే భక్తులు పంచ, టవల్ ధరించి పాల్గొనాలని ఆయన తెలియచేశారు.

In the court of the MACT Ist Addl. District Judge, Ananthapuramu

M.V.O.P. No: 245/2024

Between:
T. Gangaratnamma and others ....Petitioners
And
Boggu Suryanarayana and another .....Respondents

**Notice to Respondent No:2**

**R2:** Uppa Nagaraju S/o Uppa Krishnappa R/o Nadimidoddi Village, Narpala Mandal, Owner of the Tractor Engine and Trolley No.AP39U4773, AP39U8108.

Where as the petitioner has filed a claim petition against you and the same is posted to 19-03-2025 for your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 19-03-2025 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.

*(By order of the court)*

C. Nagaraju, S.Pranadeep
Advocates, Ananthapuramu, Cell: 9000179457

04ATP13_04ATP13.qxd 15-03-2025 PM 10:59 Page 1



# దుర్గంలో ఎమ్మెల్యే కాలవ ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన...

- భారీగా తరలివచ్చిన ఫిర్యాదు దారులు...
- ఆర్జీలు స్వీకరించిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ


ప్రజల నుండి ఫిర్యాదులు అందుకుంటున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, మార్చి 15 ప్రభాతవార్త:**
ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు అనూహ్యస్పందన లభించింది. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి ఏకరువు పెట్టుకున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు అధికార పక్ష నాయకులు హాజరై ప్రజల నుంచి వినతులు అందుకున్నారు. సాధ్యమైనంత త్వరగా తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటారనే విశ్వాసంతో ఆర్జీలు సమర్పించారు. మధ్యవర్తి ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా ఎమ్మెల్యేను కలిసి వినతులు అందచేయుటం, ఆయన ఎంతో ఓర్పుతో సమస్యలను విని పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడం ఆనందంగా ఉందని పలువురు సంతృప్తి వ్యక్తపరించారు. భూ వివాదాలు, రేషన్‌కార్డులు, ఫింఛన్, నివాస గృహాలు,స్థలాలు, విద్యుత్ లో ఓల్టేజీ సమస్యలతో పాటు రెవెన్యూ అంశాలకు సంబంధించిన దాదాపు 223ఫిర్యాదు దారులు వినతులు సమర్పించారు. అందిన ఫిర్యాదుల్లో వ్యక్తిగత సమస్యలనే ఎక్కువ మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. తక్షణ పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత శాఖ అధికారుల ద్వారా పరిష్కారానికి ప్రయత్నిస్తమన్నారు. ఫిర్యాదు దారులకు ప్రభుత్వంపై నమ్మకం కలిగే విధంగా, ప్రజలకు నేరుగా ప్రభుత్వాన్ని చేరువచేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజాదర్బార్ బలమైన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ పుసులేటి రాజు, టంకశాల హనుమంతు, సీనియర్ నాయకులు నాగల్లి రాజు, మండల కన్వీనర్ హనుమంతు, ఎన్.వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని...

- పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం... ఎమ్మెల్యే అమిలినేని
- మే 29న పార్టీ ఆవిర్బావ వేడుకలు గ్రామ గ్రామాన జెండా ఎగురవేసి జరుపండి...


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందిస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది చాలా గొప్ప మనస్సు అని, మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంం కుండా ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నారని, నిన్ననే పార్టీ ఆవిర్బా వా దినోత్సవాన్ని జరుపుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి శుబాకాం క్షలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే అమినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక విలేఖర్ల తో ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో పూర్తి రెండు కుటుంబాలు వైసిపి వారికి ముఖ్యమంత్రి దృష్టికి విషయం చెప్పి వారికి ఒక్కొక్కరికి రూ.10లక్షల అందిచామని ఆదేశాలు జారీ చేయడంతోనే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించామన్నారు. మే 29న పార్టీ ఆవిర్బావ వేడుకలను ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహా న్‌రెడ్డి మరో 15ఏళ్ళు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ఆయన పగటి కలలు కనడం తప్ప మరేమి లేదన్నారు. వేరే రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు కోసం సమావేశానికి వెళ్తే అక్కడి వారు దేశంలో నరేంద్ర మోడి తర్వాత అంతటి గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే అంటూ వారు పొగడటం, అలాంటి ఆయన దగ్గర నేను ఎమ్మెల్యేగా ఉండటం చాలా గొప్ప విషయమన్నారు. వైసిపి నాయకులు బిటిపి పనులు చేయలేదని, పాదయాత్ర చేస్తాం, చెరువుల్లో నిద్ర చేస్తాం అని చెప్పుకోవడం తప్ప వద్దనే వాళ్ళు ఎవరూ లేరని చెరువుల్లో ఎలాగూ నీళ్లు లేవు కాబట్టి ఎక్కడైనా నిద్రపోవచ్చని పేర్కొన్నారు. భూ సేకరణకు రూ.60కోట్లు కేటాయించారని, అది సరిపోవని అడగ్గా మరో రూ.100కోట్లు కావాలని అడిగామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13మంది బాధితులకు దాదాపు రూ.18.64లక్షల చెక్కులు అందించామన్నారు. మరొకరికి రూ.3.50లక్షల చెక్కులు టిడిపి నాయకులతో కలిపి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మొక్కలను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, మార్చి 15 ప్రభాతవార్త**
ప్రతిఒక్కరూ తమపరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకుం టేనే మన ఊరు కూడా శుభ్రతగా ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రామగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరిశుభ్ర తా చర్యలు చేపట్టారు. ఆసుపత్రి ఆవరణం శుభ్రంగా ఉండటంపై ఆమె వైద్యుల్ని సిబ్బందిని అభినందించారు. అనంతరం అధికా రులు, సిబ్బంది, స్థానిక నాయకులతో కలసి ఆసుపత్రి ఆవరణంలో మొక్క లు నాటారు. ఆసుపత్రిలో ప్రసవం అయిన మహిళల్ని పరామర్శించి.. బాలింతలకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ అన్నది ఒక్కరోజుతో సాధ్యం కాదని.. ప్రతి రోజు ఇందుకోసం కొంత సమయం కేటాయించాలని, ఈ సంవత్సరం అక్టోబర్ 2వ తేదీ తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో అయిన ఆకస్మికంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని, కాబట్టి అధికారులు బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు.

# షాది మహాల్, ఈద్గాలను అభివృద్ధి చేస్తాం.... ఎమ్మెల్యే అమిలినేని

**ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే అమిలినేని ఆహ్వానించిన మాజీ జడ్పి ఛైర్మెన్ కుమారుడు.**


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త:**
పట్టణంలోని ముస్లిం షాదిమహల్ చాలా అద్వాన్నంగా ఉందని, పెళ్లిళ్ల చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉందని షాదిమహల్ మరమ్మతఉ్తులు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని పలు మసీదుల నుంచి వచ్చిన ముస్లిం సోదరులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ తప్పకుండా షాదిమహల్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నాతోటి కాంట్రాక్టర్ ఏదైనా అభివృద్ధి కోసం తన వంతుగా రూ.5లక్షల అందించారని, మిగిలిన రూ.10లక్షల వరకు తాను అందిస్తానని వెంటనే అక్కడ అవసరమైన పనులు చేపట్టాలన్నారు. అలాగే ఈద్గా వద్ద ప్లాస్టింగ్ ఇతర పనులు కోసం అందుతో రూ.5లక్షల ఉపయోగించుకోవాలన్నారు. అవసరమైతే షాదిమహల్ కోసం మరి కొంత ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మాజీ జడ్పిఛైర్మెన్ చమన్‌సాబ్ కుమారుడు ఉమర్ ముక్త్ ఈ నెల 21న అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని ఆహ్వానించారు. అనంతరం ఆయనకు శాలుకా కప్పి ఎమ్మెల్యే సన్మానించారు.

**షాదీమహల్‌కు రూ.15లక్షలు సొంత నిధులు... పట్టరాని ఆనందంలో మైనార్టీ సోదరులు...**
పట్టణంలోని దొడగట్ట రోడ్డులోని షాదిమహల్ అభివృద్ధికి తన సొంత నిధులు రూ.15లక్షలు ఇస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం ప్రజావేదిక వద్ద ముస్లిం సోదరులు షాదిమహల్ లో పెళ్లిళ్ల తదితర కార్యక్రమాలు నిర్వహించాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వారి విజ్ఞప్తి మేరకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆనందం పట్టరాని ఆనందంలో ఉన్నారు. పేదల అభివృద్ధికి లక్షలు లక్షలు ఆయన సొంద నిధులు ఇస్తుండడంతో ఆయన ఉదరాతకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నారు.

# రాజీ మార్గంలో భూ వివాదాలు పరిష్కరించాలి

- కోర్టుల వరకు వెళ్తే.. ఇరువురికి ఇబ్బందులు తప్పవు
- రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి
- ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే


ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, మార్చి 15 ప్రభాతవార్త**
రెవెన్యూకు సంబంధించిన సమస్యల్ని జఠిలం చేసుకోకుండా రాజీ మార్గంలో వెళ్తే ఇరు వర్గాలకు నష్టం ఉండదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ


ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు రెవెన్యూ, పంచయతీరాజ్‌తోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. భూ వివాదాలను తెగే దాకా తీసుకెళ్లవద్దని సూచించారు. సమస్యను కోర్టు వరకు తీసుకెళ్తే.. అవి పరిష్కారం అయ్యేందుకు చాలా సమయం పడుతుందన్నారు. ముఖ్యంగా అన్నదమ్ములు, బంధువులు, పక్కపక్క పొలాల వారి మధ్య వివాదాలు ఉంటే రాజీ మార్గంలో పరిష్కరించాలన్నారు. ఆన్‌లైన్ లో పేర్లు మార్పు, ఒకరి భూమి మరొకరు కబ్జాలు చేయడం వంటి వాటిపై అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు, ఇళ్ల మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# గురుకులం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఎల్ఎ


గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**తనకల్లు, మార్చి 15 ప్రభాతవార్త:**
తనకల్లు మండలం సిజి ప్రాజెక్టు ట్రైబల్ గురుకులం బాలికల పాఠశాల మరియు హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల ఉపాధ్యాయుల హాజరు పుస్తకం పరిశీలించడం జరిగింది.ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకుండానే ముందుగానే రిజిస్టర్‌లో సంతకాలు చేసి అటెండెన్స్ వెనుకోవడంతో పరిశీలించి ప్రిన్సిపల్ గారిపై ఆగ్రహం వ్యక్తం చేయడం


రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

జరిగింది, మరియు జూనియర్ కళాశాల అనుమతులు తనకల్లు మండలంలో ఉండగా జూనియర్ కళాశాలను కదిరిలో అద్దె భవనంలో నిర్వహించడం దీనిపై సమగ్ర విచారణ జరిపి విధులకు హాజరుకాకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా ట్రైబల్ వెల్‌ఫేర్ కమీషనర్‌కు తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కూటమి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మార్చి 15 ప్రభాతవార్త**
ఆర్థిక ఇబ్బందులతో ఊహించని ప్రమాదాలకు గురైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు 27,12,600 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉంటాడని ఆమె పేర్కొన్నారు.

# గొల్ల వీరేష్ మరణం టిడిపి పార్టీకి తీరని లోటు ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 15 ప్రభాతవార్త**
కళ్యాణదుర్గంమండలం దురదకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొల్ల సిక్కన్న కుమారుడు గొల్ల వీరేష్ దంపతులు అపిలేపల్లి దగ్గర మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాస్తూ యాక్సిడెంట్ అయి గొల్ల వీరేష్ అక్కడికక్కడే మృతి చెందడం శుక్రవారం రోజున జరిగినది విధితమే విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎంఎల్ఎఅమిలినేని సురేంద్రబాబు సదరు డి.ఎస్.పి మరియు సబ్ ఇన్స్పెక్టర్ వారి దగ్గర ప్రమాదం జరిగిన తీరుగురించి విచారించి దురదకుంట తెలుగుదేశంపార్టీ నాయకులతో చర్చించి వీరేశ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మండల అన్ని విధాలుగా అండగా ఉంటాదని తెలియజేసి మట్టి ఖర్చులు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేసురేంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి రాకేష్ కళ్యాణ దుర్గం మండల పార్టీ అధ్యక్షులు గోళ్లవెంకటేశులు, పాపంపల్లి రామాంజనే యులు, దురదకుంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరండి

- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి
- ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- బత్తలపల్లిలో బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం


శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**బత్తలపల్లి, మార్చి 15 ప్రభాతవార్త**
అహర్నిశలు శ్రమిస్తూ లక్ష్యం దిశగా అడుగులేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థినులకు సూచించారు. బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. విద్యార్థినుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులతో ఇటీవల ఈ వసతిగృహాన్ని నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహంలోని గదులను, విద్యార్థినులకు అందించనున్న సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. “మీ ఎమ్మెల్యే ఎవరు?“ అని ప్రశ్నించగా, వారు సమష్టిగా “సత్యకుమార్ యాదవ్“ అని ఉత్సాహంగా బదులిచ్చారు. మంత్రి గారు మాట్లాడుతూ, తానూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తిచేసినట్లు తెలియజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, “బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగండి, మీ భవిష్యత్తును మెరుగుపరచుకోండి“ అంటూ సూచనలు చేశారు. బాలికలకు అధునాతన వసతులతో కూడిన హాస్టల్ అందుబాటులోకి రావడం చాలా ఆనందదాయకమని, విద్యార్థినులు చదువులో మరింత మెరుగ్గా రాణించడానికి ఇది మరింత సహాయపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో విశాలమైన వసతి గదులు, శుభ్రమైన వంటగది, తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, చదువుకోడానికి ప్రత్యేక గదులు, మరియు ఇతర ఆధునిక వసతులు అందుబాటులోకి తెచ్చినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థుల బాగోగుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, మున్ముందు


విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

మరిన్ని వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని, విద్యార్థులకు అందుబాటులో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎంపీడీవో నరసింహనాయుడు, జడ్పిటిసి కోటి సుధా, కోటి సూర్య ప్రకాష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయకులు కావేటి మల్లికార్జున, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం

- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభం


ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**బుక్కపట్నం మార్చ్15 ప్రభాతవార్త**
రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పాముదుర్తి లో రూ.1కోటి 79లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందించే వైద్యం కూడా ప్రజలు నోచుకోలేక పోయారని,ఇందుకు కారణం అప్పటి ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ డబ్బు లు ఇవ్వకపోవడమే అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్యశాఖకు పెద్దపీటవేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారడం ఖాయం అన్నారు. ఈ రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలఆరోగ్యంపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తోం దోని ,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ గుర్రం పాటి జ్యోతి , మెడికల్ ఆఫీసర్లు జ్యోతి ,వెంకట నారాయణ రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ మల్లి రెడ్డి ,కృష్ణమూర్తి ,గంగాధర్, నరేష్ ,ఆంజనేయులు ,కిష్టప్ప,శివారెడ్డి,కూటమిపార్టీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సాయి కాళేశ్వర్ ఆశయ సాధనకు కృషి చేస్తా

## షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప


పోలీసులకు చెక్కును అందజేస్తున్న శిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ శిల్పా

**పెనుకొండ మార్చి 15 ప్రభాతవార్త**
ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, దివంగత డాక్టర్ శ్రీ సాయి కాళేశ్వర్ స్వామి మానవసేవే మాధవ సేవగా భావించి పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆయన చేపట్టిన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాను అని షిర్డిసాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి శిల్ప పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శివసాయి మందిరం ప్రాంగణంలో దివంగత డాక్టర్ సాయి కాళేశ్వర్ 13వ వర్ధంతిని గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో ఆమె ప్రసంగించారు కాళేశ్వర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. నవ్య శ్రీ కంటి ఆసుపత్రి ఏర్పాటుచేసి నిరంతరం కంటి పరీక్షలు నిర్వహించి ఎందరికో నేత్రదానం చేస్తున్నామన్నారు. చిన్న వయసులోనే ఆయన మనకు దూరం కావడం దురదృష్టకరమన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేనప్పటికీ ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నానన్నారు. సభలో డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాళేశ్వర్ గారి మృతి పెనుకొండ ప్రజలకే కాక జిల్లా ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన విరాళాలు మరువలేనివి అన్నారు. సేవ కార్యక్రమాలను ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్పా కొనసాగిస్తూ ఉండటం అభినందనీయం అన్నారు. అడిగిన వెంటనే సీసీ కెమెరాలు ఇవ్వటానికి అంగీకరించిన ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. .. సీసీ కెమెరాల ఏర్పాటుకు 28 లక్షల రూపాయలు విరాళంపట్టణంలో పలు సర్కిల్ లలో కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం పోలీసులు కు 28లక్షల రూపాయలు చెక్కును అందజేశారు తదనంతరం నవ్య శ్రీ కంటి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న దాదాపు 100 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు వేడుకలు హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు


వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న శిల్పా

కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ రాఘవన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ పట్టణ ప్రముఖులు నాగిరెడ్డి సాయి కాలేశ్వర్ తండ్రి సుబ్బరాయుడు , చిట్టి బాబు, హరి, బాబుప్రసాద్, మానవ హక్కుల జిల్లా అధ్యక్షు డు జాన్‌ప్రియనాథ్, సాయి కాలేశ్వర్ కుటుంబ సభ్యులు ,ఆశ్రమ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.